Reg No M 3152

# జమీన్ రైతు

ప్రతి శుక్రవారము ప్రకటింపబడును

సంపుటం 6 | నెల్లూరు - 7-6-35 - శుక్రవారము | సం॥ చందా 4-0-0
సంచిక 14

# 1934

## అనర్థకమైన సంవత్సరము.

1848 ఒక యూరోపుకు మాత్రమే కాకుండా లోకానికంతా చెడ్డసంవత్సరం. రకరకాల ఉద్యమాలు బయలుదేరి, శాంత జీవనమునకు భంగము తెచ్చినవి యుద్ధాలు తిరుగుబాట్లు, చిత్రవధలు పరిపాటిఅయినవి. ఫ్రాన్సుదేశంలో రక్తపాతంలో లూయీఫిలిఫ్ అధికారిపతితుడై, కొన్నాళ్ళు ప్రజాప్రభుత్వం ఏర్పడి లూతుదకు యీ నెపోలియన్ నియంతఅయినాడు. జర్మనీ దేశమంత అల్లకల్లోలం పేరూవూరులేని చిల్లర రాజులందరుకు ఈ కల్లోలంలో కలిసిపోయారు. వీధి పోరాటాలు బయలుదేరి తుదకు వియన్నాలో మెటర్నిచ్ ప్రభువు పదభ్రష్టుడైనాడు. హంగరీఆస్ట్రియామీద తిరుగబడ్డది. స్వయం నిర్ణయానికై కోష్యియా హంగరీమీద తిరుగుబాటుచేసింది. ఆస్ట్రియాకు రష్యాలోని జారుప్రభుత్వం సహాయం చేసింది.

ఇటలీఅంతవరకు నామకార్థంగా వుండేది. గాని తనను అణచిపెట్టిన ఆస్ట్రియా, పోపుల అధికారాన్ని ధిక్కరించింది. ఆస్ట్రియాకు ఇటలీ పీడ్‌మాంటుకు యుద్ధంఏర్పడ్డది. స్విజర్లండులో క్యాథలిక్కులకు, ప్రొటెస్టెంటులకు పోరాటం. నిరంకుశత్వం గడ్డకట్టిన స్పెయిను, పోర్చుగలుదేశాలలో తిరుగుబాట్లు ప్రారంభమయినవి. 1848లో కారల్ మార్క్సుగారును, ఫ్రెడరిక్ ఎంజల్సుగారును తమకమ్యూనిస్టు కరపత్రాలనుఅచ్చుపెట్టడం సాగించారు. ఇంగ్లండులోచార్టిస్టుల ఉద్యమంకూడా సందడిచేయడం మొదలుపెట్టింది. అమెరికాలో స్వాతంత్ర్యానికి, బానిసత్వానికి ఘోర పోరాటం యూరపులోనుంచి దిగి- చారు. 33 ఏండ్లు అంతరంగికయుద్ధాలు యూరోపులో. లేకున్న, జగడాలు, అతృప్తి, పార్టీలు, వీధిపోరాటాలు ఇట్లా జరిగి ది.

1934 సం॥ వరకు ప్రపంచములో అలాటి దుస్థితిగన్పడ్డదిగాదు. ఈసంవత్సరము ప్రారంభించిన బాధలు, కష్టాలు, దేశదేశాలు ప్రాకసాగినవి. 1848 ఉద్యమాల ఆదర్శాలు, జాతీయత, విశాలత, ఐక్యతలు 1934 లోకూడా వివిధరకాలుగా బయలుదేరింది వీటిలో ఫ్యాసిసము తొందరపెట్టడం సాగించింది. యుద్ధమంటే నరకమే. దేశాలకు తెన్ను తెలియక అరాచకం చెలరేగితే అదికూడా నరకమే జౌతుంది 1934 లో గతిఅంతే.

జెనోవలో ప్రారంభమైంది. స్టాలిన్స్కీ అర్థికి అరాచకం. డాలేయర్ ప్రధానిక్రింద ఫ్రాన్సుదొరతనంలో పోరాటం ప్రారంభమై పారిసులో వీధిపోరాటముకు దిగింది. ఫ్యాసిస్టులు, కమ్యూనిస్టులు, యుద్ధవీరులు ఒకట్టై, దొరతనం వారిచే తిరుగబడ్డారు. రక్తపాతంకారణండాలేడియరం పదచ్యుతుడు గావడం తటస్థమైనాయి. విప్లవంతప్పింది, ప్యారిస్‌లో కొంతకాలం అరాచకమే రాజ్యంచేసింది. తుదకు ప్రాతప్రధాని డూమర్గుగారి యాజమాన్యంలో మిశ్రప్రభుత్వం యేర్పడ్డది. స్టావిస్కీ పేరు మ్రోగడం అగ్గమైంది.

ఇక్కడ ఇట్లుంటే, వియన్నాలో ఏమి జరుగుతూవుంది? ఫ్యాసిస్టు డాల్ఫసు నియంతృత్వంక్రింద ఆస్ట్రియా ఊపబడి జరుగుతూవుండేది. వియన్నామునిసిపల్ పాలనము సాంఘికప్రభుత్వం జరుపుతూవుంది. ఫెడరల్ గవర్నమెంటు వియన్నాను హఠాత్తుగా ఢీకొన్నది. డాల్ఫసు నాయకత్వ క్రింద సమస్తయుద్ధ పరికరాలతో సాంఘికవాదులు ఫ్యాసిస్టులు విజయం సంపాదించారు. ఘోరవధలు మాత్రంచెయ్యడంలో ఏమాత్రం వెనుకపడలేదు సాంఘికవాదు నిర్మూలనపై 5 మాసములు శాంతంగా వుండింది ఫిబ్రవరి 17 ది బెల్జియంరాజు ఆల్బర్టు వధింపబడ్డాడు, ఆజాడు చాలారోజులు తెలియలేదు. అందరూ అన్నిరకాలుగా తలపోశారు. లియపాల్డు తనతండ్రిస్థానం ఆక్రమించాడు ఆల్బర్టు మరణం బెల్జియాని కంతకష్టం లేకున్న యూరపు దేశాలన్నీ చింతించాయి.

ప్రక్కనవుండే హాలెండులో కూడా శాంతానికి భంగంవచ్చింది ఆమ్స్టర్డములో పోరాటంజరిగి డచ్చిడాకులు రెండుగా నరికివేశారు. నిర్మలఫిరంగులు టాంకులు, ఉపయోగించారు రాణీగారిని బహిరంగంగా అవమానించారు. మేమాసంలో బల్గేరియాలోకూడా నియంతఏర్పడ్డాడు.

జూన్ 30వ జర్మనీ నాయకుడు హిట్లరుగారు బ్రౌన్‌షర్టులను సైన్యములో తిరుగుబాటుచిహ్నములు గ్రహించెను వెంటనే మూడవరోజునుంచి ఏడుపక్షములు నాయకులు 100 దిని నిర్దాక్షిణ్యముగా వధించెను హిట్లరు ధ్వనియుగ ప్రపంచం పనిచో కొన్నిరోజులు నిశ్చయముగా హిట్లరుకు పదభ్రష్టునిగావించి మరొక నియంతను నియమించియుండును హిట్లరుకు సందేహం కలిగిన వారందరును వధింపబడిరి. ఇంతలోకే నివేశించిన హిట్లరునకు దేశమంతయు అండమైనిల్చినది. మంత్రివర్గము, సైన్యము, ప్రజలు హిట్లరును అభినందించిరి.

జూలైమాసములో ఆస్ట్రియా నియంత చాన్సలరు డాల్ఫసుపై వియన్నానాజీలు తిరుగబడి వధించిరి. సైనికవేషధారులైన నాజీలు గవర్నమెంటు భవనములు వార్తాశాఖలను స్వాధీనము చేసుకొనిరి. దేశమంతటను అంతరంగికయుద్ధరంగమయ్యెను అనేకప్రాణములు పోయెను. ఇటలీప్రభుత్వమువారు ప్రవేశము కల్పించుకొందుమని బెదరించిరి. జూగోస్లావియా నాజీలను చేయూత నిత్తుమనిరి. స్టారంబర్గ తిరుగుబాటును కఠినముగ నణచివేసెను. షుష్నిగ్ చాన్సలరు పదవిని స్వీకరించెను. కత్తితో నియంత అయినడాల్ఫస్ కత్తితోనే హతమయ్యెను.

హిండన్బర్గసేనాని తన 86 ఏట దేశీయుల కనులనీరుకారు చుండగాదివంగతులైరి. వీరున్నంతకాలము నాజీలకు అడ్డుతగులుచుండెను. గాని వీరిమరణం ప్రపంచమును దుఃఖమునముంచెను. హిండన్బర్గ స్థానమున హిట్లరు దేశీయులచే ఎన్నుకొనబడెను. హిండన్బర్గ శవమును 1914 లో ఆయిన రష్యనులను ఓడగొట్టిన టానన్బర్గునందు పాతిపెట్టిరి.

జూలైఆఖరున అమెరికా పశ్చిమ భాగమున 3 దినముల గొప్పసమ్మె శాన్‌ఫ్రాన్సిస్కోలో ప్రారంభించి, ఇతరకేంద్రములకు వ్యాపించి ది. ఇసమ్మెదారులకు విజయముగల్గినది. హాబ్రిడ్జను అనుసరించు నాయకత్వము వహించెను

లా మెరాక్ సానాలో అంతరంగియుద్ధము ప్రారంభమై దొరతనము సైన్యముల నాయకత్వ వహించి వచ్చెను. అమెరికా తూర్పుభాగముల పనేక ప్రదేశములలో సమ్మెలు ప్రారంభమైనవి.

(తరువాయి 8-వ పేజీలో చూడుడు.)

...మాత్రము చేసెం
...ను ప్రాంగణేశ్వరేంద్ర
...లో" అను పేరుతో నూ
...న మందిరమును స్థాపించిరి. (ప్రస్తుత) మిగిలి
పైను సభ్యులతో ప్రారంభింపబడి తే 12-5-35 దీ
సాయంత్రం పఠన మందిరము సమావేశమై శ్రీ
రీక్ష వెంకట్య్రాయ శ్రేష్టిగారి అధ్యక్షులుగాను
... ... ... ... గారిని
... పాధ్యక్షులుగా, బొమ్మ గ్రహిండ్డి ... 
... వెంకటయ్యగార్లను కార్యదర్శులు
గను ఎన్నుకొనిరి. పైవారి ఆధిపత్యముక్రింద,
పఠనమందిరము దినదినాభివృద్ధిగాంచి పురజనుల
కుపయుక్తమై వెలయుగాక! ఈ పురవాసులెల్లరు
యీ పఠనమందిరమునకు చేయూతనొసంగి సభ్యు
లుగాచేర ప్రార్థితులు.

బుధజన విధేయుడు,

షే. కు మ స్తాన్.

---

## కోలారు బంగారు గనులు

---

గమనింపవలసిన కొన్ని ముఖ్య విషయములు.

---

ప్రపంచంలో తయారయ్యే బంగారములో నూటికి 2 వంతు ఇండియాలో లాభించుచున్నది. ఇందులో 100 కి 95 వంతులు కోలారు గనులలో ఉత్పత్తియగుచున్నది. యీ గనులు బెంగుళూరునకు 40 మైళ్లు దూరములో నున్నవి. బంగారుగనులుండు ప్రదేశము సుమారు 4 మైళ్లు దూరముండును. ఇవి 4 ప్రదేశములలో నున్నవి 1. కోరమండలం గనులు బాలఘాటు గనులు, కోరమండలంగనులు 2. ఊర్గాము గనులు-ఊర్గాము నందిదుర్గము గనులు 3. చాంపియన్ గనులు-చాంపియన్ రీఫ్ గనులు, 4. మారికుప్పం- మైసూరు గనులు- ఇచట బంగారము కలదని బహుకాలము నుండియు తెలిసియుండినదిగాని, 1885 సం॥లో జాన్ టైలర్ అండు సన్సువారు దాని మేనేజిమెంటు పుచ్చుకొని నప్పటినుండియును పని చురుకుగా జరుగుచున్నది. 20 సంవత్సరములు పని చేయగా 2873457 పౌనులు విలువగల 631116 ఔన్సుల బంగారము దొరికినది, కంపెనీవారికి 1066615 పౌనులు డివిడెండులు పంచిపెట్టబడెను.

శివ సముద్రము ప్రవాహములనుండి విద్యుచ్ఛక్తి 92 మైళ్లదూరము కొనిరాబడి ఇచట ఉపయోగింపబడుచున్నది. ఊర్గాముగనిలో 5000 అడుగులలోపల పనిచేయుచున్నారు.

ప్రతి సంవత్సరము మైసూరు దొరతనమువారికి రాయల్టీ 70,000 పౌనులు యీ గనులద్వారా చెందుచున్నది. ఇదిగాక విద్యుచ్ఛక్తి సప్లయికి ప్రత్యేక ద్రవ్యము వచ్చుచున్నది.

---

## దేవులపల్లె కాలిపోవుట

---

వెంకటగిరి తాలూకా దేవులపల్లె రెండుఇండ్లు తప్ప తక్కినవన్నియు దహనమైనవి. రు 6000 సైననష్టము.

—పురవాసి.

...ను 2 ఘం...
...నం ... గ్రామములలో ...
సుమారు 20 యిండ్లు దహనమైపోయెను.
పశువులు కూడా చచ్చిపోయినవి. కొన్ని పశువులు సుమారు 30 పుట్ల ధాన్యము కాలిపోయినవి. ఆగామీ గృహముల యొక్క కష్టములు చెప్పలేనివిగాను ... మహారాజాలుగారు ... గొప్పవారు ఆగ్రామములో యిండ్లు పోయినవారికి పశువులకు మేత యిండ్లు కట్టుకొనుటకు సామానుల సహాయము చేయుదురని కోరుచున్నారు.

—కలువాయి భువనాక్షి

---

## పెండ్లి కట్నము.

---

జమీన్ రైతు సంఘము.

---

యీ నెల 5 తేది రాత్రి కోటపోలూరులో అలిమిలి వీరారెడ్డిగారి సోదరుల వివాహ సందర్భమున నెల్లూరుజిల్లా జమీన్ రైతు సంఘమునకు అలిమిలి వీరారెడ్డిగారు వివాహ కట్నముగా దయచేసిన రు 10/-లు వందనములతో నందు కొంటిమి రెడ్డిగారి అభిమానమునకు సదా కృతజ్ఞులము.

బద్దెపూడి వెంకటనారాయణరెడ్డి

అధ్యక్షుడు.

నె జి. జ రై సంఘము.

---

నిమ్న జాతుల ఉద్ధరణ మార్గముల నన్వేషించుటకు మద్రాసు దొరతనము యోచించుచున్నదట. నిమ్నజాతులకు నీటివసతు లేర్పరచుట, విద్యా వ్యాప్తమున మరి కొన్ని సౌకర్యములు కలిగించుట, గృహనిర్మాణమునకు స్థలము సేకరించుట ముఖ్య విషయములుగా సూచింపబడుచున్నవి.

* * *

జపాను మోటారు కార్లు మద్రాసునకు వచ్చుచున్నవి. జూన్ 3 తేదిన మొదటి కన్‌సైన్‌మెంటు దిగింది. గాలన్‌కు 41 మైళ్లు వేయునట.

* * *

తిరునల్వేలి జిల్లాలో రజతోత్సవ నిధినుండి 10,000 కుష్టురోగ నివారణకును, 4000 క్షయరోగనివారణకును, 5000 రెడ్ క్రాసు సొసైటీ వారికి శిశుసంరక్షణ కొరకును ఇచ్చిరి.

◆ ◆ ◆

## ఎస్టేట్సు ల్యాండు ఆక్టు

---

1934-వ సం॥వరకు అన్ని సవరణలున్నూ, ఇనాముల బిల్లున్నూ, చేర్చి, అన్నివివరణములున్నూ, యీ ఆక్టు క్రింది వ్యవహారములకు లిమిటేషన్‌లు తెలియగల షెడ్యూల్ తోటిన్ని తెలుగున వ్రాయబడి చక్కని బైండు చేయబడినది.

ఆర్డరుతో సొమ్ముపంపువారికి పోస్టేజి సహా రు. 1—6—0 లు V. P. గా పంపగోరువారు రు 0-8-0 ల స్టాంపు చీట్ల అడ్వాన్సు పంపవలెను.

మేనేజరు:—

తెలుగు లా జర్నలు ఆఫీసు,

నెల్లూరు.

---

జర్మనీలో గత కొంతకాలము సంవత్సరములలో 3,200 ... ... ... పాఠశాలలు తెరువబడుటకే పైగా 2,2000,00 మంది స్త్రీ పురుషులు బుద్ధిపూర్వకముగా ముందుకువచ్చి యీ ... నేర్పబడిరి.

---


## పళ్లు కట్టబడును

డాక్టర్

యం. కె. కోరాగారి

దంత చికిత్సాలయము,

ట్రంకు రోడ్డు, నెల్లూరు.



ఆహారమును బాగుగా నమలుడు! జీర్ణశక్తిని పెంపొందించుకొనుడు! ఆరోగ్యమును పొందుడు! చెడిన, పూడిన దంతములను పూర్తిగా గాని విడివిడిగా ఒక్కొక్కటిగాగాని కట్టించుకొని, సౌందర్యమును పొందుము. యువకులుగండు!

సౌందర్యమే సౌఖ్యము.

దంతముల సెట్టు గ్యారంటీ ఉపయోగము.

దంతములకు, చిగుళ్లకు సంబంధించిన అన్ని వ్యాధులలో మాసలహాసైకొని చికిత్స పొందుము, ఛార్జీలు సులభము. అందరకు అందుబాటుగా, నుండును.


అఖిల భారత కాంగ్రెసు మహాసభ గోల్డెన్ జూబిలీ మహోత్సవమును మహా వైభవముతో జరుపుటకు కాంగ్రెసు కార్య నిర్వాహకులు నిర్ణయించుచున్నారు. ఈసంవత్సరం అక్టోబరు మాసములో కాంగ్రెసునకు 50 సంవత్సరములు నిండును.


## వకుళాదిసుగంధతైలము

తలమెరుగుటకు నుపయోగింపుకొన్న పార్శ్వపు తలనొప్పి కండ్లమంటలు చిరకాలమునుండి బాధించు తల నొప్పులను నివారించి వెంట్రుకలను కుచ్చులవలె పెంచును.

4 ఔన్సుల సీసా రు .0—8—0. ...

## తిమిరభాస్కరాంజనము

కండ్లకు కాటుకగా నుపయోగించిన మసకలు రేచీకటి, తిమిరములు, నీరుకాచుట (క్యాటరాక్టు) చూపు వకటి రెండుగా కనుపడుట మొదలగు చూపునకు సంబంధించిన కంటి వ్యాధులను పోగొట్టును.

విశ్వనాథ ఆయుర్వేద వైద్యశాల

హెడ్డాఫీసు కోవూరు.

బ్రాంచి ట్రంకురోడ్డు, నెల్లూరు

## స్టో బీడి




ఒకసారి త్రాగి పొగాకుయొక్క సువాసన గమనింపుడు.

## నకలు మందులను చూచి మోసపోకుడు.

40 సం॥లుగా ప్రఖ్యాతి జెందినది. కేవలము బాధసాధని.

# అమృతాంజనం.

అన్ని నొప్పులకు దివ్యామృతము.

తలనొప్పుల సూన్యము, వాయు నోటులను బాపును పార్శ్వపు నొప్పుల బారదోలును, పొట్ట పోగొట్టును, జెలుబుల ఛేదించును, వాపుల మాపుమాపును. దగ్గును తగ్గించును, దురదను తొలగించును.

అమృతాంజనం డిపో,

మదాసు, బొంబాయి, కలకత్తా.

## టీచరుకు 16 ...
బాకీ.

చేనిగుంట రయితుల మొర.

మాళ్యాపేట డివిజన్ అందున్న మజరా చేనిగుంట గ్రామ జనసంఖ్య షుమారు 1500 మందియున్నది. పన్నులు సాలాపు 3000 కొలకన్న సకీరు 7625-0-0 లు పన్ను సర్కారువారికి చెల్లించుచున్నాము. యీ గ్రామ పరిసరములలో యెచ్చట కాలువలుగాని పుష్కలమైన చెరువులుగాని మంచినీళ్లు పడవు. యీ గ్రామమునకు అతి సమీపమున యెన్నదగిన పన్నులకున్న మా గ్రామ మధ్యయందు మంచినీళ్ళగుంటతప్ప యితర యేజలాధారమున్ను లేదు. యీ గుంట లోకల్ బోర్డువారు షుమారు 40 సంవత్సరములకు పైగా డిస్ట్రిక్టుబోర్డులో కల్పించి మరమ్మతులు చేయించుచూవుండి యిప్పటికి 20 సంవత్సరములనుంచి యే రిపేరీలు చేయక అశ్రద్ధ వహించినందున వరదలుపడి కట్టలు విరిగిపడి కట్టలు అలరాయిసహా పడిపోయి చాలావరకు గుంట పూడిపోయివున్నది. యీ సంవత్సరం సదరు గుంటలో వుండు కొద్దినీరుకూడా వుపయోగించక చాలా చెడిపోయివున్నందున షుమారు 3 మైళ్ళ దూరము వరకు ప్రజలు యీ వర్షంతోపోయి నీళ్ళు ...

... దైవము మా గ్రామ... మా యిబ్బందులను కనులార వీక్షించి మాకు కల్గియుండు నీటి యిబ్బందిని తొలగించుమని ప్రార్థిస్తున్నారము.

యీ గ్రామములో యేలాటి స్కూలు లేనందున మాళ్యాపేట తాలూకా బోర్డు వున్నప్పుడు వారు మా గ్రామములో, విద్యాభివృద్ధికై, మా యిబ్బందులను గమనించి. ఒక బోర్డు స్కూలును స్థాపించినారు. యింతలో, మా దురదృష్టము వల్ల సదరు తాలూకా బోర్డు రద్దుపర్చబడినది. అది మొదలు, సదరు స్కూలులో, 50 మందికి పైగా విద్యనభ్యసించుచున్నారు గాని. సదరు స్కూలు మాస్టరు జీవించగలడు, వాని కార్యబద్ధులు యేవిధముగా జీవించవలయును బోర్డు ప్రెసిడెంటు గారు, తన యెస్టేటు గ్రామములలో తన కైదులు విద్య నభ్యసించి, వివేకవంతులగుటకు, వారికి యిష్టము లేక వుండవచ్చును. లేనియెడల సదరు పాఠశాలను గురించిగాని, మంచినీళ్ల గుంటను గురించిగాని, యెన్నోసార్లు మనవిచేసుకొన్నను, గమనించక యుండడములో యేమని యూహింపవలెను. మా సర్కిల్ నుంచి ప్రజాప్రతినిధిగా, బోర్డుకు పోయిన మ. రా. శ్రీ వేనాడు గారి ... స్వలాభమునకే మా ... వరు ప్రజలకుచేసిన ... ప్రజలు పూర్తిగా తెల్సుకొనియేయున్నారు. డిస్ట్రిక్టుబోర్డు మెంబరులారా! యిప్పటికైనను యీ గ్రామ ప్రజాళికము పైయిబ్బందులను విచారించి త్వరలో మంచినీళ్లగుంట రిపేరీయున్ను విద్యాభివృద్ధిన్ని కలిగించి పాఠశాలలో వుండు వుపాధ్యాయునికి యివ్వవలసిన 16 నెలల జీతమున్న త్వరలో యిప్పించుమని బోర్డు ప్రెసిడెంటు గారిని మెంబర్లను ప్రార్థిస్తున్నారము.

—చేనిగుంట ప్రజలు.


### ఉచిత చికిత్స
స్త్రీవ్యాధులకు — గనేరియాకు

స్త్రీ వ్యాధులు, సుఖవ్యాధులు, వాని వలన కలిగిన కీళ్ళనొప్పులు గండమాలాదులకు పదిసంవత్సరముల అనుభవము పై చికిత్స వ్యాధి ఎంత తీవ్రముగానున్నను సరే. వీదలకు గనేరియాకు 25—5—35 వరకు చికిత్సఉచితము.

పంతంగి సుబ్రహ్మణ్యశర్మ,
అత్తిలోట, నెల్లూరు


శ్రీ ...
దేవాలయము... సంII ...క 12 తేది ... వేలము వేసి తీర్మానించబడున... లను కౌలుకు తీసుకొని ... వారలు తప్పక హాజరు కావలెను. సదరు ప్రైవేటు ఉపేక్షించిన యెడల పై విషయము మరల వర్తింపబడదు

గూడలి గ్రామం
సర్వే నెం 179 నుండి 197 వరకు
మెట్ట యె 121—16
సర్వే నెం 160 మెట్ట యె 1—21
కోట గ్రామం
సర్వే నెం 614 మాగాణి యె 1—71
పల్లమాల.
సర్వే నెం 931 మాగాణి యె 0—98
ఊసుగుంటపాలెం.
సర్వే నెం 80 మాగాణి యె 1—37
చెందోడు.
సర్వే నెం 592 యె 1—44 లో సగం
ఎల్లపిరి.
సర్వే నెం 850 యె 1—57

ఇట్లు
ఉదయగిరి వీరరాఘవ వెంకట
శేషాచార్యులు,
దేవాలయ ధర్మకర్త. గూడలి, 2-6-36.


తరువాతఫిలిం:— "శ్రీ కృష్ణలీలలు"

త్వరలో తెలుగులో మాట్లాడే ఫిలింలు:—

1. హరిశ్చంద్ర:—అద్దంకి, పులిపాటి, కన్నాంబ.
2. సతీ అనసూయ:—దాసరి కోటిరత్నం
3. సతీ సక్కుబాయి:—దైతా గోపాలం, జొన్న విత్తుల



6-45 Two Shows 9-45

The New Talkie Picture Palace, Nellore.

WILL SCREEN

A Sagar Movietone Co's Talkie Version Of Munshi Jayant Shyams Famous Story

# Educated Wife

Featuring:--Miss. Sabita Devi (The golden voice Star of Bengal) Miss. Swarooprani (The idol songstress of Lahore) with Jal Merchant (The perfect Singer), Yakub and Blind Singer K. C. Dey and Miss Kamala (Surabhi)

6—తేది మొదలు 4 రోజులు మాత్రమే! మాట్లాడే ఫిలిం 9-45 దినమునకు రెండాటలు. 9-45 గంII

ది న్యూటాకీ పిక్చర్ పాలస్, నెల్లూరు.

(అందమైన క్రొత్త హాలులో) బొంబాయి సాగర్ ఫిలిం కంపెనివారిచే తయారుకాబడిన

## గృహలక్ష్మి

జాల్‌మర్‌చంట్, యాకూబు, బలరామ్ కృష్ణచంద్రడే మిస్. సబితాదేవి స్వరూపరాణి, సురభి కమల సురభి లలిత

టి. బాబురావు,
మేనేజరు.

యస్. అహమ్మద్ ఖాన్,
ప్రొప్రైటరు.

